


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



మంగళవారం 6 జనవరి 2026 7 పేజీలు





### ప్రజావాణి కార్యక్రమానికి
# జిల్లా అధికారులు హాజరు కావాలి
## - స్పష్టం చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులే స్వయంగా ప్రజావాణిలో పాల్గొనాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 70 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ప్రజావాణి వినతుల స్వీకరణ పూర్తయిన అనంతరం అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను వెంటవెంటనే పరిశీలించి, పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తక్షణమే పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న తరహాలోనే జిల్లా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం ప్రగతిని పర్యవేక్షించేందుకు ఆన్లైన్ విధానాన్ని అవలంభిస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్జీదారులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని హితవు పలికారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా (మిగతా 2లో)



### మోడల్ సోలార్ విలేజ్ గ్రామంగా
# బిక్నూర్ ఎంపిక
## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సూర్యఘర్ ముఫ్తీ బిజిలి యోజన - మోడల్ సోలా ర్ విలేజ్ పథకంలో భాగంగా, కామారెడ్డి జిల్లాలో భిక్నూర్ గ్రామం మోడల్ సోలార్ విలేజ్ గ్రామంగా గత అక్టోబర్, 2025లో జిల్లా స్థాయి కమిటి సూర్య ఘర్ మార్గదర్శకాల ప్రకారం ఎంపిక చేయడం జరిగింది.దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి కమిటి, ఆదేశాలనుసారం, TGNPD-CL పంచాయతి అధికార్లు క్షత్ర స్థాయిలో భిక్నూర్ గ్రామంలో పర్యట ించి అవసరమైన ప్రభుత్వ భవ నాలకు, వివిధ స్థలల్లో సోలార్ సిస్టంలను ఏర్పాటు కోసం వివరణాత్మక ప్రాజెక్టు నివేదికను తయారు చేసి జిల్లా స్థాయి కమిటికి సమర్పించడం జరిగింది.దీనిలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అద్యక్షతన జిల్లా స్థాయి కమిటి సమావేశం, కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిం ది. ఈ సమావేశంలో మోడల్ సోలార్ విలేజ్ అయిన భిక్నూర్ గ్రామంలో గల వివిధ రకాల ప్రభుత్వ భవ నాలపై 116KW సామర్థ్యం గల 28 ప్రభుత్వ భవనా లపై సోలార్ గ్రిడ్ కన్టెడ్ సోలార్ పవర్ సిస్టంలు ఏర్పాటు కోసం,28 గ్రామంలోని గుర్తించిన వివిధ స్థలల్లో 20 సోలార్ వీధి దీపాలు ఏర్పాటు కోసం, 1500LPD గల సోలార్ వాటర్ హీటర్ గ్రామంలో గల రెసిడెన్సియల్ హాస్టల్లో ఏర్పాటుకు వివరణాత్మక ప్రాజెక్టుమోడల్ సోలార్ విలేజ్ గ్రామంగా బిక్నూర్ ఎంపిక నివేదికనును కలెక్టర్, జిల్లా స్థాయి కమిటి పరిశీలోంచి పలు సూచనలు చేయడం జరిగింది.ఈ సమావేశం లో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా జడ్జి, సీ.పీ లను కలిసిన కలెక్టర్

**సూర్య ఇందూర్:**

నిజామాబాద్ జిల్లా పాలనాధికారిగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం జిల్లా న్యాయమూర్తి జీ.వీ.ఎన్.భరతలక్ష్మని, పోలీ స్ కమిషనర్ సాయి చైతన్యలను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా న్యాయస్థానాల సముదాయ భవనంలోని జిల్లా జడ్జి ఛాంబర్లో ఆమెకు పూల మొక్కను అందించారు. జిల్లా స్థితిగతులపై, న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై వారు కొద్దిసేపు చర్చించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీ.పీని కలిసి పూల బొకే అందించారు.



### రాత్రి వేళ లైట్ల వెలుగుల్లో
# బ్రిడ్జి నిర్మాణం పనులు...!

- నాగిరెడ్డి పేట్‌లో జాతీయ రహదారిపై పోచారం ప్రధాన కాల్వ పై బ్రిడ్జి నిర్మాణం.
- రాత్రింబవళ్లు కొనసాగిన బ్రిడ్జి నిర్మాణం పనులు.
- ఈ నెల 9 న పోచారం ప్రాజెక్టు నీటి విడుదల.
- ఆలోపు బ్రిడ్జి పనులు పూర్తయ్యేలా చర్యలు.

**సూర్య, నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రం వద్ద జాతీయ రహదారిపై పోచారం ప్రధాన కాల్వపై ఉన్న పాత బ్రిడ్జి స్థానంలో నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి నిర్మాణం పనులు రాత్రింబవళ్ళు వేగవంతంగా సాగుతున్నాయి. ప్రస్తుత రబీ పంటల సాగు కోసం ఈనెల 9న పోచారం ప్రాజెక్టు నీటిని నీటి పారుదల శాఖ అధికారులు (మిగతా 2లో)





# జిల్లాలోని స్కూల్ బస్సుల్లో విస్తృత తనిఖీలు
## - జిల్లా రవాణాశాఖ అధికారులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పిట్లం, బాన్సవాడ, కామారెడ్డి ప్రాంతాల్లో స్కూల్ బస్సులపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా స్కూల్ బస్సుల ఫిట్నెస్ పత్రాలు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు తదితర భద్రతా ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి (AMVI) స్నిగ్ధ స్కూల్ బస్సు డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి డ్రైవర్ వాహనానికి సంబంధించిన చెల్లుబాటు అయ్యే పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. అలాగే అనుమతిం చిన పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించకూడదని, విద్యార్థుల భద్రతపై ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా వాహనాలను నడపాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు హాజరు కావాలి

**(మొదటి పేజి తరువాయి)**

ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రజావాణికి గైర్హాజరు కాకూడదని, కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజలు తరలివచ్చి ప్రజావాణిలో వినతులు, ఫిర్యాదులు అందిస్తారని, జిల్లా అధికారులు అందుబాటులో ఉంటూ పరిష్కరించేందుకు అనువుగా ఉన్న వాటిని అప్పటికప్పుడే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా క్షత్ర స్థాయిలో ఏమి జరుగుతోందనే విషయాలను తెలుసుకు నేందుకు, శాఖా పరమైన అంశాలను గమనిం చేందుకు ప్రజావాణి కార్యక్రమం వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లా అధికారులు తప్పనిసరిగా ప్రజావాణిలో పాల్గొనాలని, ప్రజలు సమర్పించే అర్జీలను పరిష్కరించేందుకు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కాగా, మండల ప్రత్యేక అధికారులు జిల్లా ప్రగతిలో క్రియాశీలక పాత్ర పోషించాలని, క్షత్రస్థాయిలో పర్యటిస్తూ ఆయా కార్యక్రమాలు, పథకాల అమలు తీరును నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ప్రతి శాఖ పనితీరు సమర్ధవంతంగా ఉండాలన్నారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నందున, సంబంధిత అధికారులు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని అన్నారు. ముఖ్యంగా ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి ప్రలోభాలు, ఒత్తిళ్లకు తావులేకుండా పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, ఫాం-6, ఫాం-7 పరిష్కారంలో స్పష్టమైన ప్రగతి కనిపించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజావెంకట్ రెడ్డి తదితరులు ఫిర్యాదులు స్వీకరించగా, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం అధికారులు కలెక్టర్ ను ఆమె ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించారు.

# నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల గుండెల్లో స్థానం పొందిన సూర్య

## - సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సైలు

**సూర్య బాల్కొండ:**




సూర్య దినపత్రిక ప్రజల నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం పొందుతుందని ఎస్సైలు అన్నారు..సోమవారం సూర్య నూతన సంవత్సర క్యాలెండరు 2026,,ముప్కాల్ ఎస్ఐ కిరణ్ పాల్,మెండోరా ఎస్ఐ సుహాసిని పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ఆవిష్కరణ చేశారు.. క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం అభినందనీయమని ఎస్ఐ లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ లు మాట్లాడుతూ,కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన బాల్కొండ సూర్య రిపోర్టర్ షేక్ సదుల్ల ను ప్రత్యేకంగా అభినందించారు. ఎలాంటి భేషజాలకు తావులే కుండా...ఎవరికి తలొగ్గకుండా...ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా వార్తలు రాస్తూ అన్నివర్గాల ఆదరాభిమానాలు పొందుతున్న రిపోర్టర్ షేక్ సదుల్ల ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు సూర్య దినపత్రిక ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రజాగొంతుకై నిలుస్తున్న సూర్య అన్ని వర్గాలకు అండగా నిల బడుతూ వార్తలను వార్తలుగా ప్రచురిస్తోందన్నారు.సూర్య దినపత్రిక అంటే తనకు ఎనలేని గౌరవమని,ఆ క్రమంలో క్యాలెండర్ తన చేతుల మీదుగా ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా సూర్య యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## నిప్పంటుకొని దగ్ధమైన కంది పంట

**సూర్యరాజంపేట**



కంది పంటకు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైన ఘటన రాజంపేట మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఆర్గొండ స్వామి అనే రైతు తనకున్న వ్యవసాయ భూమిలో ఒక ఎకరం కంది పంటను సాగు చేశారు. ప్రమాదవశాత్తు కంది పంటకు నిప్పంటుకోవడంతో పూర్తిగా దగ్ధమైంది. డంపింగ్ యార్డ్ సమీపంలో ఉండడంతో గుర్తుతెలియని వ్యక్తులు పక్కనే ఉన్న డంపింగ్ యాడ్ కు నిప్పంటించడంతో ఆ మంట క్రమంగా కంది చేనులోకి వ్యాపించి పంట మొత్తం కాలిపోయిందని రైతు వాపోయాడు. పంట చేతికి వచ్చిన దశలో పంట కాలిపోవడంతో రైతుకు నష్టం వాటిలింది. పూర్తిస్థాయిలో ఎదిగిన ఒక ఎకరం కంది పంట నాశనం కావడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆర్గొండ స్వామి తెలిపారు. సంఘటన స్థలాన్ని అధికారులు పరిశీలించి ప్రభుత్వం తరపున తగిన నష్టపరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## రామేశ్వర్ పల్లి పేరును నిలబెట్టాలి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లికి ఉన్న ఆదర్శ గ్రామ పేరును నిలబెట్టేలా పాలకవర్గ సభ్యులు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు, గ్రామ సర్పంచ్ చేపూరి రాణి రాజు చెప్పారు. సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ మొదటి సమావేశాన్ని పంచాయతీ కార్యదర్శి శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను గుడ్డు నుంచి తక్షణం పరిష్కారం చేయాలని తీర్మానించారు. గ్రామాభివృద్ధికి పార్టీలకతీతంగా పాలకవర్గ సభ్యులు సహకరించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినోద్ గౌడ్, వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## కామారెడ్డి జిల్లా లో 108, 102 అంబులెన్స్ ల తనిఖీ.

**సూర్య కామారెడ్డి టౌన్**

జిల్లాలో తనిఖీలో భాగంగా మెడికల్ ఎక్విప్మెంట్స్,మందులు, అత్యవసర సమయంలో అందుతున్న సేవలు గురించి తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా వాహనం యొక్క కండిషన్,అందించే సేవలపై చర్చించడం జరిగింది,ఈ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ డివిజనల్ ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్,కామారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి,ూఅశ్రీశేం విజయ్ కుమార్,నరేష్.జుమీ-ూ కృష్ణస్వామి, కమలాకర్ లు పాల్గొన్నారు.

## వేల్పూర్ మండలానికి 87 కళ్యాణ లక్ష్మ షాది ముబారక్ చెక్కుల మంజూరు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని అన్ని గ్రామాలలో కల్యాణ లక్ష్మకి దరఖాస్తు చేసుకున్న వారందరికీ 87 మందికి చెక్కులు మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించి రాష్ట్రాన్ని అప్పులోకి నెట్టినప్పటికిని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం ఎటువంటి స్కీములను ఆపకుండా ముందుకు తీస్కుళుతుందని అన్నారు. ఇందులో భాగంగా గ్రామాల వారీగా కళ్యాణ లక్ష్మ షాదీ ముబారక్ కలుపుకొని అక్లూర్ 6 అమీనాపూర్ 3 అంక్సాపూర్8 జన్కంపేట్ 2 ,కోమన్పల్లి 1 కొత్తపెల్లి 1 ఒకటి ,కుకునూరు 3, లక్కోర 1, మోతే 7 నడుకూడా 9, పడగలు 8 పోచంపల్లి 3 ,రామన్నపేట 11, సాహెబ్ పేట 2, వేల్పూర్ 20 చొప్పున 87 మందికి చెక్కులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. వారికి గడ్డం నర్సారెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాత్రి వేళ లైట్ల వెలుగుల్లో బ్రిడ్జి నిర్మాణం పనులు...!

**(మొదటి పేజి తరువాయి)**

విడుదల చేయనున్నారు.దీంతో మండల కేంద్రంలో జాతీయ రహదారిపై పోచారం ప్రధాన కాలువపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం పనులను కాంట్రాక్టర్ రాత్రింబవళ్లు నిర్వహిస్తూ, రాత్రివేళల్లో ఫోకస్ లైట్లను ఏర్పాటు చేసి, లైట్ల వెలుగుల్లో పనులను జరుపుతున్నారు. రబీ పంటల సాగు కోసం ఈనెల 9 న పోచారం ప్రాజెక్టు నీటిని ప్రధాన కాల్వ ద్వారా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేతులమీదుగా విడుదల చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు ప్రనాళికలు సిద్ధం చేశారు. అప్పటిలోగా మండల కేంద్రంలో నిర్మిస్తున్న బ్రిడ్జి స్లాబ్ నిర్మాణం పనులను పూర్తి చేయాలని ఎల్లారెడ్డి నీటిపారుదల శాఖ ఇన్చార్జి ఈఈ వెంకటేశ్వర్లు సంబంధిత కాంట్రాక్టర్ కు ఆదేశించారు. దీంతో కాంట్రాక్టర్ బ్రిడ్జి నిర్మాణం పనులను రాత్రింబవళ్ళు నిర్వహించి బ్రిడ్జి స్లాబ్ పనులను పూర్తి చేశారు. గత సంవత్సరం రబీ సీజన్ లో యాసంగి పంటల సాగు కోసం జనవరి 5 వ తేదీ 2025 న పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు.ప్రస్తుతం రబీ పంటలు సాగు కోసం ఈనెల 9న పోచారం ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసెందుకు త్రైబందీ సమావేశంలో అధికారులు నిర్ణయించారు.

## ఉర్దూ మీడియం పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**సూర్య పెద్ద కొడప్గల్**



పెద్ద కొడప్ గల్ ఉర్దూ మీడియం ప్రాథమికొన్నత పాఠశాలలో సోమవారం ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ విజయలక్ష్మ బసవరాజ్ దేశాయ్ విద్యార్థులు తయారుచేసిన వంటకాలను పరిశీలించి రుచి చూశారు. ఈ సందర్భంగా పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ యాకుబ్ సర్పంచ్, పాలకవర్గానికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫరహాన బేగం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమల గ్రామ పెద్దలు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ.

**సూర్య మోపాల్**

రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పోలీష్ శాఖ ఆధ్వర్యంలో ద్విచక్రవహన ర్యాలీ నిర్వహించారు. మోపాల్ నుంచి మంచిప్ప వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం నర్సింగ్ పల్లి లో ఏర్పాటు చేసిన అవగహన సదస్సులో ఎస్ఎచ్ వో సుస్మిత మాట్లాడారు. మద్యం తాగి వహనం నడిపితే మొదటి సారి రూ 10వేలు, రెండోసారి రూ 15వేల జరిమానా విధిస్తామన్నారు. పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వొద్దని సూసించారు. ద్విచక్ర వహన దారులు కచ్చితంగా శిరస్త్రాణం ధరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో యువకులు, పో?లీష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య బీబీపేట**



బీబీపేట్ మండలంలోని మాందాపూర్ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన అల్వాల శ్రీనివాస్ అనే స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ 97ఉ98 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు ముందుకు వచ్చి 30,000 ఆర్థిక సహాయం అందించారు తమ వంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సేకరించిన రూ.30,000 రూాలు నగదును మృతుని కూతురు పేరు మీదు పోస్ట్ ఆఫీస్ లో జమ చేసి ధ్రువపత్రాలను మిత్రుని దశదినకర్మ రోజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రబృందం నాగరాజ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, విశ్వనాథం,బాల్ చంద్రం, కిషన్, పండరి, మాధవ్ రెడ్డి ఉమాకర్ రెడ్డి,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంతంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని అంతంపల్లి గ్రామాన్ని నూతన పాలకవర్గ సభ్యులు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, గ్రామ పెద్ద మాల సంఘ అధ్యక్షుడు రాజనర్సు కోరారు. సోమవారం గ్రామ సర్పంచ్ మంజుల సంజీవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం గుండా ప్రతినిత్యం వందలాది వాహనాలు టోల్ ఫ్రీజ్ ను తప్పించుకునేందుకు గ్రామం మీదుగా వెళు తున్నాయని, దీంతో గ్రామంలో చెత్త పేరుకుపోతుందని, ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున టోల్ ప్లాజా సిబ్బందికి చెప్పి అంతంపల్లి మీదుగా వాహనాలు రాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మధు, శ్రీకాంత్, స్వామి, శ్రీధర్ పాల్గొన్నారు.

# గర్భిణీకి రక్తదానం చేసిన.... ల్యాగల ప్రశాంత్ పటేల్

**సూర్య కామారెడ్డి టౌన్**

అన్ని ధానాల కన్నా అన్నదానం గోప్పది, అన్నదానం కన్నా రక్తదానం గోప్పది. అన్నదానం చేస్తే ఒక పూట కడుపునిండుతుంది అదే రక్తదానం చేస్తే మనిషికి పునర్జన్మను ఇస్తుంది. అని నమ్మే వ్యక్తులు మన కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి సభ్యులు కామారెడ్డి పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న (మౌనిక ( అనే గర్భినికి అత్యవసరంగా ఆపరేషన్ నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితి



నిర్వాహకులను సంప్రదించడంతో లింగంపేట్ మండలం కోర్పోల్ గ్రామానికి చెందిన ల్యాగల ప్రశాంత్ గారి సహకారంతో వారికీ కావాల్సిన రక్తం ఇచ్చి రెండు నిండు ప్రాణాల ను కాపాడడం జరిగింది. ఈ సందర్భంగా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ అవయవాలు అన్ని సరిగ్గా ఉండి కూడా రక్తదానం చెయ్యడం వల్ల ఏదో జరుగుతుందన్న అపోహలు వదిలి ప్రతి ఒక్క యువకుడు రక్తదానం చెయ్యడానికి ముందుకు రావాలని కోరారు. అలాగే ఒక్క ఫోన్ చేయగానే వచ్చి రక్తం ఇచ్చిన ప్రశాంత్ నీ బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్లు అభినందించారు ఈ కార్యక్రమంలో పేషంట్ కుటుంబసభ్యులు, బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్లో మెడల్ సాధించిన విద్యార్థులు

**సూర్య పెద్ద కొడప్గల్**



పీఎం శ్రీ పాఠశాలల జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ లో పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కబడ్డీ మరియు కోకో పోటీలలో జిల్లా స్థాయిలో రెండవ స్థానం సాధించారు అలాగే కరాటే పోటీల్లో కూడా పాల్గొని మెడల్ సాధించారు. సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చౌదరి విజయలక్ష్మ విద్యార్థులను మెడల్స్ తో సత్కరించారు, గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమల శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓరెంటేషన్లో జంతు శాస్త్రం పై విద్యార్థినులకు అవగాహన

### -ఎఫ్ ఆర్ వో చరణ్ తేజ...!
### - ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ లక్ష్మనారాయణ

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాటని , జంతుశాస్త్ర విభాగము ,ఫారెస్ట్ డిపార్ట్మెంటుతో కలిసి వన్యప్రాణుల సంరక్ష ణ 2026 పైన ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించినట్లు ఎఫ్ ఆర్ వో చరణ్ తేజ సోమ వారం తెలిపారు బోటనీపై మరియు జంతుశాస్త్రం పై అటవీ రక్షణ పై అనేక సూచనలు తెలియజేశారు , ఎఫ్ ఆర్ వో చరణ్ తేజ వన్యప్రాణుల లెక్కింపు వాటి యొక్క సర్వే ఏ విధంగా చేయాలో సంక్లిష్టంగా వివరించా రు. వన్యప్రాణుల లెక్కింపు ఈనెల జనవరి 19 నుంచి ఆరు రోజులు ఉంటుం దని తెలియజేసారు అనంతరం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మనారాయణ మాట్లాడుతూ వృక్షలను మరియు జంతువులని సంరక్షం చుకొని విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో వాసుదేవ నాగిరెడ్డిపేట్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ బీట్ ఆఫీసర్ కళాశాలకు సంబంధించిన ఇంచార్జ్ డాక్టర్ వి శంకరయ్య ఎన్ఎస్ఎస్ పి ఓ ఎస్ చంద్రకాంత్, రాణి, శివ కుమార్, వీ శశిధర్, డాక్టర్ గంగారెడ్డి, బోటిని అధ్యాపకులు డాక్టర్ ఎస్ గోదావరి, సురేష్ రెడ్డి ఎన్ఎస్ఎస్ వాలెంటరీస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పచ్చల నడుకుడ గ్రామంలోని ఇందిరమ్మ గృహాలు మంజూరు అయిన లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇండ్లను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ టక్కరి గంగాధర్ మాట్లాడుతూ లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్లను పూర్తి చేయాలని పూర్తి చేసిన వెంటనే నిధులు నేరుగా ఖాతాలోకి వస్తాయి అని తెలిపారు. అదే విధంగా మంజూరు అయిన ఇందిరమ్మ గృహం పూర్తి చేసినటువంటి ఘట్టవద్ద ల లావణ్య ఇంటిని పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల సొంత ఇంటి కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన నాయకులకు సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డికి సునీల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సారెడ్డి లింగేశ్వర్ గ్రామ సర్పంచ్ కొల్లే నరసయ్య పాల్గొన్నారు.

## నీటి విడుదల

**సూర్య బీబీపేట**



బీబీపేట మండలం కేంద్రం లో పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండినందున రైతుల కు యాస ంగి పంటకు నీటి అవసరం ఉన్నందువలన నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ దోమకొండ, బీబీపేట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రవళిక, బీబీపేట్ సర్పంచ్ ఎదుల్ల సద్విక సాయినాథ్, మల్కాపూర్ సర్పంచ్ నాగరాజ్, ఇస్సార్ నగర్ సర్పంచ్ రాజా గౌడ్, ఉప్పరపల్లె సర్పంచ్ పుట్ట మమత మల్లేశం, మహమ్మదాపూర్ సర్పంచ్ హరీష్ యాదవ్, వార్డు మెంబర్లు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులకు మోక్షం

**సూర్య వేల్పూర్**



గత సర్పంచుల పాలన ముగిసిన అనంతరం అధికారుల ఇన్చార్జిన పాలనతో నిధులు లేకపోవడంతో గ్రామంలోని పారిశుద్ధ్య పనులు ఇతరత్రా పనులకు గ్రహణం పట్టిన విధంగా ఉండేది. ఇప్పుడు గ్రామాల్లోని పారిశుద్ధ్య పనులకు మోక్షం లభించింది. నూతనంగా ఎన్నికైన సర్పంచులు పారిశుధ్యం పైన నీటి సరఫరా పైన ఇతరాత్ర పనులపై దృష్టి సారించి పనులను ముమ్మరం చేస్తున్నారు. రెండు సంవత్సరాల కాలంలో పేరుకపోయిన చెత్తను జేసీబి లతోని తొలగిస్తున్నారు. గ్రామాల్లోని నీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుద్ధ్యం ఈ మూడు పనులు సక్రమంగా నిర్వర్తించినట్లయితే గ్రామాలు అభివృద్ధికి మూలాలుగా చెప్పుకుంటారు. అంక్సాపూర్ గ్రామంలోని జెసిబి సహాయంతో పోచంపల్లి అంక్సాపూర్ బైపాస్ రోడ్డుకు మురికి కాలువను సోమవారం రోజు శుభ్రం చేశారు. అదేవిధంగా రామన్నపేట గ్రామంలో సర్పంచ్ దగ్గరుండి పర్యవేక్షణ చేస్తూ మురికి కాలువల పేరుకుపోయిన చెత్త నీటి సరఫరా లో జరిగిన అంతరాయాలను తొలగిస్తూ స్వయంగా పరిశీలి స్తున్నారు. అయితే గ్రామాలు రెండు సంవత్సరాలు అభివృద్ధికి నోచుకోలేక మూలన పడిన సమయంలో సర్పంచులు పనులను ముమ్మరం చేయడం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే నిధులు లేని కారణంగా సర్పంచ్లే తమ సొంత డబ్బును ఖర్చు చేసి ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవడానికి తమ వంతు ప్రయత్నాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం నిధులను సక్రమంగా విడుదల చేసినట్లయితే గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని సర్పంచులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా పాలనాను గాడిన పెట్టాల్సిన బాధ్యత సర్పంచ్ ల పై ఎంతైనా ఉందని చెప్పవచ్చు.

## ఇసుక లారీల పట్టివేత పోలీస్ స్టేషన్ కు తరలింపు


**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో పోలీస్ శాఖ రోజువారి పెట్రోలింగ్ నిర్వహించుండగా ఒక లారీ ఇసుకలోడు వస్తుండగా దానిని గమనించిన పోలీసు వారు తనిఖీ చేయగా ఇసుకకు సంబంధించిన ముందస్తు అనుమతి కానీ పత్రాలు కానీ లేకపోవడంతో లారీని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. అయితే ఈ విషయంపై లారీ డ్రైవర్ దిలీపును విచారించగా వెంకటాపూర్ గ్రామంలోని సొసైటీ వద్ద నుండి ఇసుకను జెసిబి సహాయంతో తీసుకొచ్చినానని చెప్పగా పోలీసులు తీసుకువచ్చిన స్థలం వద్దకు వెళ్లి జెసిబి ని మరియు ఇతర లారీలను స్వాధీన పరుచుకుని లారీ డ్రైవర్ దిలీప్ లారీ ఓనర్ రాజేశ్వర్ జెసిబి డ్రైవర్ శర్మ వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహిపాల్ రెడ్డి పైన కేసులు నమోదు చేసినట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు. వెంకటాపూర్ గ్రామం నందు అక్రమంగా నిల్వ ఉంచినటువంటి రెండు డంపుల వద్ద తహసిల్దార్ గారి సమక్షంలో సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఇసుక అవసరం ఉన్నవారు ముందస్తు పరిమిషన్లు రెవెన్యూ మైన్స్ అధికారుల నుంచి తీసుకోవాలని సూచించారు. అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సంజీవ్ తెలిపారు.

## పోచంపల్లి వాసి కి గౌరవ డాక్టరేట్ ప్రధానం

**సూర్య వేల్పూర్**






వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన దేశ్పాండే అనంత్ రావు న్యాయవాది, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ లీగల్ చైర్మన్ కు తమిళనాడు ప్రభుత్వం గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఆసియా ఇంటర్నేషనల్ కల్చలర్ యూనివర్సిటీ తమిళనాడు వారు అనంత్ రావు చేపట్టిన సామాజిక సేవ, న్యాయసేవ కు గుర్తింపు కు గాను గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు హూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయకుమార్ తెలిపారు. ఈ అవార్డును ఈయన తమిళనాడులోని యూనివర్సిటీలో జరిగిన ప్రధానోత్సవం లో పాల్గొని అవార్డును స్వీకరించినట్లు తెలిపారు. ఈ అవార్డు స్వీకరించిన దేశ్పాండే అనంత్ రావు తనకు సమాజంలో సేవ చేసే బాధ్యత మరింత పెరిగిందని సమాజ సేవలో ఇంకా ముందు ఉంటానని అన్నారు. అవార్డు అందజేసిన యూనివర్సిటీ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం మోతే ప్రభుత్వ పాఠశాలలో సోమవారం గ్రామ సర్పంచ్ రమేష్ రెడ్డి ఉపసర్పంచ్ పరంజ్యోతి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు స్వయానా భోజనం చేసి విద్యార్థులకు రోజువారి అందించే మెనూ పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని చక్కగా అందిస్తున్న మధ్యాహ్న భోజన సిబ్బందిని అభినందించారు. ప్రతిరోజు నాణ్యమైన పౌష్టికాహారమైన విద్యార్థులకు రాగిజావను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గణేష్, ఉపాధ్యాయులు మహేందర్, రత్నయ్య, వెంకట నరసయ్య, కవిత, నవనీత మొదలైన వారు ఉన్నారు.

## కాలమానిని ఆవిష్కరణ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని లక్కోరా ,పడగల్, హనుమాన్ నగర్, అంక్సాపూర్ ,పోచంపల్లి, కొత్తపల్లి , అంక్సాపూర్ వడ్డెర కాలనీ గ్రామాలలోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలకు పిఆర్టియు టీఎస్ సంఘం యొక్క నూతన సంవత్సర 2026 క్యాలెండర్ను వేల్పూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి దేవానందం, సీవీ నరసింహారావుల ఆధ్వర్యంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కాంతయ్య, విజయ్ కుమార్, దేవరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్ గౌడ్,రామ్ చందర్ మండల అసోసియేట్ అధ్యక్షులు రాజేంద్ర మండల కార్యదర్శి రాకేష్ ఆవిష్కరించి , ప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయులకుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పడగల్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రామచందర్, పడగల్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం సరోజిని , లక్కోర అంక్సాపూర్ ఇన్చార్జ్ హెచ్ఎం లు లక్ష్మణ్, రఘునాథ్ మొదలైన వారు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన విద్యార్థులు, ఆరోగ్యకరమైన దేశం

## - కొంపల్లి జోన్-2 ఏజిఎం కే శ్రీనివాసరావు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

హైదరాబాదులోని కొంపల్లి జోన్ 2 లో శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి-4 మరియు 5 వ శాఖల్లో అంగరంగ వైభవంగా 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి బిఎస్ రావు స్మారక జోనల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహణ.సోమవారం రోజున జరిగిన బి.ఎస్.రావు మెమోరియల్ జోనల్ స్పోర్ట్స్ మీట్ కి కొంపల్లి జోన్-2 ఏజిఎం కే శ్రీనివాసరావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్,డాక్టర్ వీ.సింహాచలం(సీనియర్ సైంటిస్ట్) వీ. శివశంకర్ (ఇస్రో సైంటిస్ట్), ఆల్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ రాజశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని బిఎస్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.




కొంపల్లి జోన్-2 ఏజిఎం కే శ్రీనివాసరావు మాట్లాడుతూ,విద్యార్థులకు శారీరక, మానసిక అభివృద్ధికి వ్యాయామం ఒక ముఖ్య సాధనం అని,cఆరోగ్యకరమైన విద్యార్థులు-ఆరోగ్యకరమైన దేశంc అని,, విద్యార్థుల జీవితాలలో చదువు తోపాటు ఏకాగ్రతను పెంచే క్రీడలు ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం జ్ఞాపకశక్తి పెరుగుతుందని ఆటలతో ఆనందం - చదువుతో ఉజ్వల భవిష్యత్తు అని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కొంపల్లి-2 జోన్ లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులందరికీ ఆట పోటీలు నిర్వహించడం జరిగింది. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.ఈ ఆట పోటీల సంబరాలకు కొంపల్లి -2 జోన్ అకడమిక్ కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్స్, డీన్లు, ఓరియంటేషన్ ఇన్చార్జిలు, జోనల్ పిఈటి హేమంత్, జోనల్ పిఈటిలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని క్రీడావేడుకలను ఆనందించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

## - బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఈరోజు నిజామాబాద్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ఆధ్వర్యంలో, స్థానిక మాజీ కార్పొరేటర్ ప్రమోద్ కుమార్ నేతృత్వంలో 4వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు భారతీయ జనతా పార్టీలోకి భారీ సంఖ్యలో చేరారు.ఈ కార్యక్రమంలో పాంగ్ర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బీమ్ సింగ్, స్థానిక నాయకులు రా×జ శ్రీనివాస్ తదితరులు తమ అనుచరులతో కలిసి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి నూతనంగా చేరిన నాయకులకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌పై బీజేపీ జెండా



ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం, అవినీతి పాలనతో ప్రజలు విసిగిపోయారని, కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. నగర అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతుందని చెప్పారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలు, పేదల అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని అన్నారు. అదే నమ్మకంతో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు.ప్రతి డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, బూత్ స్థాయి నుంచి నగర స్థాయి వరకు బీజేపీ శ్రేణులు క్రమబద్ధంగా పనిచేస్తున్నాయని, ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సెల్ సభ్యులు ఓం సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మనారాయణ, రూరల్ మండల అధ్యక్షులు ఆనంద్, శ్రీకర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పిల్లల మనోవికాసానికి క్రీడలు అవసరం

### -మండల విద్యాశాఖ అధికారి

**సూర్య బాన్సువాడరూరల్**



బాన్సువాడ పట్టణంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో "విజయోత్సవ పేరిట నిర్వహిస్తున్న వార్షిక క్రీడా పోటీలను సోమవారం మండల విద్యాశాఖ అధి కారి నాగేశ్వరరావు ఘనంగా ప్రారంభించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ,పిల్లల మనోవికాసానికి చదువులతో పాటు క్రీడలు కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు.క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వలక్షణాలు, క్రమశిక్షణతో పాటు సమన్వయ భావన పెరుగు తుందని వివరించారు. వివిధ తరగతుల విద్యార్థులు నిర్వహించిన ఆకట్టుకునే మార్చ్ పాస్ట్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.చిన్ననాటి నుంచే పిల్లల్లో క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహిం చాల్సిన అవసరం ఉందని, ఇందుకు తల్లి దండ్రులు కూడా పిల్లలలో క్రీడల పట్ల ఆసక్తి,అవగాహన కల్పించేందుకు చొరవ చూపాలని ఆయన పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్ మాట్లాడుతూ, పట్టణంలో క్రీడల అభివృద్ధి కోసం శాసన సభ్యు లు పోచారం శ్రీనివాస్ రెడ్డి మినీ స్టేడియం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.ప్రతి క్రీడాకారుడు స్టేడియాన్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీ య స్థాయిలో మంచి గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు.చిన్న నాటి నుంచే పిల్లల్లో క్రీడల పట్ల అవ గాహన పెంపొందిస్తున్న ఆక్స్ఫర్డ్ స్కూల్ యాజమాన్యా న్ని ఆయన ప్రత్యేకంగా అభినందిం చారు. కార్య క్రమంలో ఆక్స్ఫర్డ్ పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్యనరేష్,ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వందేళ్లు పూర్తి చేసుకున్న సిపిఐ చలో ఖమ్మం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ. పోస్టర్లను కామారెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామారెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ల శతాబ్ది ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఖమ్మం లో జనవరి 18. మధ్యాహ్నం2 గంటలకు ప్రదర్శన భారీ బహిరంగ సభ ఖమ్మంలో నిర్వహిస్తున్నట్టు ఆయన అన్నారు ఈ బహిరంగ సభకు జాతీయ నాయకత్వం రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర నలుమూల నుండి 5 లక్షలకు పైపాడు కార్యకర్తలు పాల్గొని కమ్యూనిస్టు పార్టీ. బహిరంగ సభను విజయవంతం చేయాలని ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు మేధావులు కార్మికులు కర్షకులు విద్యార్థులు పాల్గొని ఖమ్మం 2026. జనవరి 18 మండలాల నుండి జిల్లాల నుండి ప్రచార ప్రచార జాత నిర్వహించుకొని జనవరి 18 ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. పి బాలరాజు సిపిఐ జిల్లా నాయకులు దేవయ్య. బత్తుల ఈశ్వర్ హనుమాన్లు. ఎండి రఫీక్ లక్ష్మ శ్రీనివాసు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**సూర్య బీబీపేట**



అయ్యప్ప స్వాముల శబరి యాత్ర బీబీపేట హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయంలో 41 రోజుల మాల దీక్ష వేసుకొని 39 మంది స్వాములు శబరిమలకు బయలుదేరారు. వారికీ చంద్రశేఖర్ గురుస్వామి మరియు మనోజ్ పాండే స్వాములు అందరికీ ఇరుముడిని కట్టించారు. ఇరుముడి కార్యక్రమానికి వచ్చిన స్వాములందరికీ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు స్వామి, కార్యదర్శి నాగేశ్వర్ స్వామి, కోశాధికారి పరశురామగౌడ్ స్వామి మరియు అయ్యప్ప సేవా సంఘం భక్తులు, మాల స్వాములు కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 87 మంది కి శిక్ష

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ యందు దొరికిన 87 మందిని కోర్టు యందు హాజరుపరచగా పదమూడు మందికి ఒక్క రోజు జైలు శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా, మిగిలిన 74 మందికి వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించిన రెండవ తరగతి మెజిస్ట్రేట్ టీ. చంద్రశేఖర్ .డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో దొరికిన వారికి పోలీస్ స్టేషన్ యందు స్థానిక ఎస్.హెచ్. ఓ. నరహరి కౌన్సిలింగ్ నిర్వహించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయినా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల ను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు మద్ది సూర్యకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చేపూరి రాణి రాజు, ఉప సర్పంచ్ వినోద్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి,వార్డ్ సభ్యులు, లబ్ధిదారులు శివ గారి రామ్ రెడ్డి, పుట్టకొక్కుల లింగం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్ల కు క్లీనర్ల కు ఉచిత కంటి ఆరోగ్య పరీక్షలు

### - రవాణాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో, జిల్లా మెడికల్ అధికారుల సహకారంతో డ్రైవర్లు మరియు క్లీనర్లకు ఉచిత కంటి పరీక్షలు సహా ఇతర ఆరోగ్య వైద్య పరీక్షలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ, డ్రైవర్లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. రహదారి భద్రతకు డ్రైవర్ ఆరోగ్యం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. వాహనాలను నడుపుతున్నప్పుడు తమ కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని తమపై ఆధారపడిన ఇప్పుడు ప్రమాదాలను డ్రైవరు నివారించవచ్చని ఆయన అన్నారు. డ్రైవరు ఇలాంటి అవకాశాలను సద్విని యోగం చేసుకొని తమ ఆరోగ్య పరీక్షలను తరచుగా పరీక్షంచుకొని డ్రైవర్ ఉద్యోగం చేయాలని ఆయన సూచించారు. అప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు అన్నారు. కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది పలు ప్రైవేటు వాహనాల డ్రైవరు క్లీనర్రు ఇతర వాహనదారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పొలం... బాట

**- విద్యుత్ వినియోగదారులకు ఫిర్యాదులకై 1912 టోల్ ఫ్రీ సేవలు**

**- ప్రజలకు 24/7 అందుబాటులో టోల్ ఫ్రీ నంబర్: ఎస్ఈ వెల్లడి**




**సూర్య కామారెడ్డి టౌన్**

టిజిఎన్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగ దారులకు మరింత మెరుగైన సేవలు అందించే క్రమంలో 1912 టోల్ ఫ్రీ సేవలను మరింత విస్తృత పరిచామని కామారెడ్డి సర్కిల్ విద్యుత్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ. ఆర్ రవీందర్ గారుతెలిపారు . కార్పొరేట్ కార్యాలయ ం నుండి టోల్ ఫ్రీ సేవలు నిర్వహించబడుతున్నా యని , 16 సర్కిళ్ల విద్యుత్ వినియోగదారులు ఈ టోల్ ఫ్రీ సేవలను సద్వినియోగ పరుచుకో వాలని తెలిపారు. సాంకేతికతను జోడించి సిబ్బందిని పెంచి టోల్ ఫ్రీ సేవలను మరింత పటిష్టపరిచామని తెలిపారు . టోల్ ఫ్రీ నంబర్ 1912 అని తెలిపారు . ప్రజల్లోకి విస్తృతంగా ఈ టోల్ ఫ్రీ నంబర్ ను తీసుకువెళ్తున్నామని చెప్పారు . ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్లు , విద్యుత్ సరఫరాలో ఏటువంటి ఇబ్బందులు తలెత్తిన , బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న , ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ , విద్యుత్ మీటర్ల మార్పు , అన్ని రకాల కొత్త సర్వీసుల మంజూరుకు సంబం ధించిన పేరు మార్పు , క్యాటగిరి మార్పు , లోడ్ మార్పు తదితర సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు . ఇందులో భాగంగా విద్యుత్ వినియోగదారుడు ముందుగా 1912 కు ఫోన్ చేయగానే అట్టి ఫిర్యాదును స్వీకరించి, స్వీకరించిన ఫిర్యాదును నమోదు చేసి , నమోదు తాలూకు సమాచారం సంబంధిత అధికారికి వెళ్తుంది , అలాగే ఫిర్యాదు దారునికి, మెసేజ్ రూపంలో వెళ్తుందన్నారు . అట్టి ఫిర్యాదు ఆ అధికారి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారన్నారు. . 1912 పై వచ్చిన ఫిర్యాదులను ఉన్నత స్థాయి అధికారులు సమీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు . సమీక్ష చేయడం వలన త్వరిత గతిన పరిష్కారం అవుతాయాని వివరించారు. వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్లు ఎంతగానో దోహదపడుతుం దని తెలిపారు. వినియోగదారుల అభిప్రాయం కూడా తీసుకోబడుతుందని అన్నారు . ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 1912 ద్వారా 3974 సమస్యలు పరిష్కరించమని ఈ సందర్భంగా వివరించారు . విద్యుత్ అధికారుల ప్రజా బాట , పల్లె బాట , పొలం బాట : పొలం బాట ద్వారా ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 73 పొలంబాట కార్యక్రమాలు నిర్వహించామని ఆయన వివరిం చారు. ఈ తనిఖీల్లో గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించినట్లు పేర్కొన్నారు1796 వంగిన స్తంభాలను సరిచేశామని , 1495 చోట్ల లూజ్ లైన్లను (వేలాడుతున్న వైర్లు) బిగించామని చెప్పారు. 2310 మధ్య స్తంభాలను (Inter-poles) ఏర్పాటు చేశామని చెప్పారు .వినియోగ దారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కంకణ బద్ధులై పనిచేస్తున్నామని వివరించారు .గౌరవనీయులైన తెలంగాణ ఉపముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రతి మంగళ గురు మరియు శని వారములలో ప్రజాబాట నిర్వహిస్తున్నట్టు జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ రవీందర్ గారు తెలిపినారు ఈ ప్రజా బాటలో లోకల్ ప్రజాప్రతినిధులను ఆహ్వానిస్తున్నా మని తెలిపినారు ఈ ప్రజా బాటలో వినియోగదా రులు ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామని తెలిపినారు.

## ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలి..!!

**-ఎస్ఐ .కిరణ్ పాల్**



**సూర్య బాల్కొండ/ముప్కాల్**

ముప్కాల్ మండల కేంద్రంలో ఎస్ఐ .కిరణ్ పాల్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఇందు లో భాగంగా వారు మాట్లాడుతూ హెల్మెట్ ధరించకు ండా వాహనాలు నడపడం సరైంది కాదన్నారు. ద్విచక్ర వాహనం నడుపుతూ రోడ్డు ప్రమాదంలో కుటుంబ యజమాని మృతి చెందితే ఆ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఈ సందర్భంగా అన్నారు. అందుకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి బయటకు వెళ్ళేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం రెండు పూటల పెట్రోలింగ్ చేపడుతున్నట్లు తెలిపారు. రాత్రి పూట ఆయా గ్రామాల్లో పెట్రోలింగ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న మండలంలోని అంతం పల్లికి చెందిన శ్రావణ్ రెడ్డి, నిర్మల్ జిల్లాకు చెందిన వసంతరావుకు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ సోమవారం ఒకరోజు జైలు శిక్షతోపాటు వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించడం జరిగిందని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు.

## బందును విజయవంతం చేయాలి

**- ఫార్మా కంపెనీ ఏర్పాటు కాకుండా చూడాలి**

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో ఫ్యూజస్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా కంపెనీ ఏర్పాటుకు ఈనెల 7వ తేదీన ప్రజాభిప్రాయ సేకరణ ఉన్నందున, మికల్ కంపెనీని ఏర్పాటు చేయవద్దని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కంపెనీ యజమాన్యం ప్రజాభిప్రాయ సేకరణకు వస్తే అడ్డుకోవా లని బిక్కనూర్ యువత తీర్మానించారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక గాంధీ చౌక్ వద్ద యువత సమావేశం ఏర్పాటు చేసి ఇప్పటికే మండలంలో ఫార్మా కంపెనీల వల్ల పెద్ద ఎత్తున ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, మరో ఫార్మా కంపెనీ వస్తే మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రజలు బతకడం కష్టమవుతుందని, కంపెనీ ఏర్పాటుకు నిరసనగా 7వ తేదీన బిక్కనూర్ బందుకు పిలుపునిస్తున్నట్లు, పట్టణ వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బందులో పాల్గొని ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని పిలుపుని చ్చారు. కంపెనీని అడ్డుకోకుంటే మండల ప్రజల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని, ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున తరలివచ్చి కంపెనీ ఏర్పాటు కాకుండా చూడాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష బిక్కనూర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టులో తప్పుల తడకను నివారించాలి

**సూర్య- బిక్కనూర్**



మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అల్లుడు అయినా దిద్ది సురేష్ అనే వ్యక్తి బస్వాపూర్ లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఓటు వేసి రెండవ విడుతలో జరిగిన సర్పంచ్ ఎన్నిక ల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలంలోని రాజు పేట్ గ్రామ మూడవ వార్డు సభ్యుడిగా పోటీ చేశాడని ఆరోపిస్తూ సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మార్వో సునీత దేవికి వినతిపత్రం సమర్పించారు. రెండు చోట్ల ఓటు హక్కు వినియోగించుకున్న సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని, డబుల్ ఓట్లను గుర్తించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ంలో బిక్కనూర్ ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు తాటిపాముల లింబాద్రి నాయకులు ఉన్నారు

## కంజర గురుకుల బాలికల పాఠశాలలో త్యాగరాజస్వామి మహోత్సవ కార్యక్రమం

**సూర్య మోపాల్**



మోపాల్ మండలం కంజర లోని నిజామాబాద్ తెలంగాణ సాంఘిక సంక్షమ గురుకుల బాలికల పాఠశాలలో త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవ కార్యక్రమం సంగీతం ఉపాధ్యాయురాలు శ్రీమతి జి. సుజాత ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. సంగీతాన్ని భక్తిగా మార్చి, భక్తిని సంగీతంగా ఆవిష్కరించిన మహానుభావుడు సంత్ త్యాగరాజ స్వామి, ఈ సందర్భంగా వారిని పూజిస్తూ, స్మరిస్తూ త్యాగరాజ విరచిత కృతులను చిన్నారి విద్యార్థుల గళాలలో విరజిమ్మిన సంగీత స్రవంతి అందరి హృదయాలను పవిత్రం చేసి, శ్రోతల మనసులను ప్రశాంతం చేసింది. ఈ శుభ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి విజయలలిత సంగీత సరస్వతీ మరియు త్యాగరాయ చిత్ర పటాలకు పూలమాల వేసి దీపాలంకరణ గావించి తదుపరి విద్యార్థినులనుద్దేశించి మాట్లాడుతూ త్యాగరాజ ఆరాధన కేవలం ఒక సంగీత సభ మాత్రమే కాదు ఇది ఒక ఆధ్యాత్మిక యజ్ఞం. చక్కని సంగీత వాద్యాల నడుమ చిన్నారుల గీతాలాపన శ్రవణానందాన్ని కలిగించిందని హర్షం వ్యక్తం చేస్తూ, పాఠశాలలో కలిగిన సంగీత వాద్యాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని సూచించా రు. చిన్నారులందరూ కూడా సంగీతం పట్ల ఆసక్తి పెంపొందించుకుని గొప్ప గొప్ప సంగీత విద్వాంసులు గా ఎదగాలని సంగీతం ఉపాధ్యాయురా లు జి సుజాత తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ మహోత్సవానికి సంగీత వాద్య సహకారం అందించిన వయోలిన్ వేదాంత సీతారామచంద్ర మూర్తి, మృదంగం విశ్వనాథ్, తబలా యోగేష్ జోషి, పియానో సంబేటి రాము, ప్యాడ్ సంబేటి శ్యామ్ లను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గౌరవంగా సత్కరించడం జరిగింది. ఈ ఉత్సవంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు భక్తి శ్రద్ధలతో భాగం పంచుకున్నారు.

## సీఎం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రానికి చెందిన బిఆర్ ఎస్ నాయకుడు బోండ్ల సునీల్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేశాడని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి సోమవారం అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆంజనేయులుకు ఫిర్యాదు చేశాడు. ఈ కార్యక్రమంలో బిక్కనూర్ ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి పార్టీ నాయకులు ఉన్నారు

## సంక్రాంతి పండుగ సెలవులకు ఊరు వెళ్లే వారు ఈ దిగువ తెలియజేసిన నిబంధనలు తూ.చ తప్పక పాటించవలెను

**- పోలీస్ కమీషనర్ వెల్లడి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



1. ఊరు వెళ్లేటప్పుడు ఖరీదైన వస్తువులు ఉంచకుండా బ్యాంక్ లాకర్లో పెట్టుకోవాలి 2.ఊరెళు న్నామన్నా విషయాన్ని సోషల్ మీడియాలో, స్టేటస్ లో పోస్టు చేయొద్దు 3. డోర్స్ కు సెంట్రల్ లాకింగ్ సిస్టం వాడండి. 4. గ్రామాలలోని ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం ఇవ్వం డి 5. సి.సి కెమెరాల లో ఆన్లైన్లో ఎప్పటికప్పుడు చూసుకుంటు ఉండండి6. అపరిచిత వ్యక్తులు వస్తే వారి సమాచారం పోలీస్ వారికి తెలియజేయవ లెను 7. శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతకటం, రాత్రి వేళ చోరీలకు పాల్పడటం జరుగుతుంది. అట్టి వారిపై నిఘా ఏర్పాటు చేయవలెను 8.ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పండి 9.పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిది 10.ఇంట్లో కుటుంబ సభ్యులు వెళ్లగా ఉన్న మహిళలు, వృద్ధులు అపరిచితులు సమాచారం పేరుతో వస్తే నమ్మకండి 11.కాలనీల వారిగా గస్తీ బృందాలను ఏర్పాటు చేసుకోవాలి 12. తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో లో సమాచారం అందించండి 13. పోలీస్ శాఖ వారికి దొంగతనాలపై అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించండి14.ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునేవారు మీ సమీప పోలీస్ స్టేషన్లను సంప్రదించండి. లేదా డయల్ 100 ను సద్వినియోగం చేసుకోండి.

## మార్కాజ్ కమిటీ అధ్యక్షుడు గా సయ్యద్ మజరొద్దీన్ ఎన్నిక

**సూర్య బాల్కొండ**



బాల్కొండ పట్టణ మర్కజ్ కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మజారుద్దీన్ బాల్కొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సంజీవ్ గౌడ్, బాల్కొండ మండల మైనార్టీ అధ్యక్షులు జావిద్, నాయకులు ప్రవీణ్ గౌడ్,తౌటు గంగాధర్, షేక్ వహాబ్, సంతోష్ గౌడ్, ఆరెపల్లి గంగాధర్, మహమ్మద్ అన్వర్, రియాజ్,చాట్ల నరేష్, గడ్డం రవి, అఫ్సర్ అజీజ్,షోయబ్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# సాగు రంగంలో నిజామాబాద్ ఘనతను మరింతగా ఇనుమడింపజేయాలి

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి -జిల్లా అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని వెల్లడి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

వ్యవసాయ రంగంలో తనదైన ప్రత్యేకతను కలిగి ఉన్న నిజామాబాద్ జిల్లా ఘనతను మరింతగా ఇనుమడింపజేసేలా సాగు రంగానికి ఎనలేని ప్రాధాన్యతను ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సమావేశ మందిరంలో సోమవారం జరిగిన జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశానికి పర్సన్ ఇంచార్జి హోదాలో కలెక్టర్ అధ్యక్షత వహించారు. నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన అధికారులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు. సహకార బ్యాంకు ద్వారా రైతులకు అందిస్తున్న తోడ్పాటు గురించి, వివిధ కార్యక్రమాల అమలు తీరుతెన్నుల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధునిక సేద్యం దిశగా రైతులను ప్రోత్సహిస్తూ, అవసరమైన వారికి తగిన తోడ్పాటు అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా



జిల్లాలో పసుపు పండించే రైతులకు పంట సాగు విషయంలో వెన్నుదన్నుగా నిలుస్తూ, ఆధునిక యంత్ర సామాగ్రిని వినియోగిస్తూ పెట్టుబడి ఖర్చులు తగ్గించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాగా, జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమైన పక్షంలో మరిన్ని నిల్వలు తెప్పించే బాధ్యత జిల్లా యంత్రాంగానిదేనని, ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. యూరియా విషయంలో అక్కడక్కడా రైతులలో నెలకొని ఉన్న అపోహలను దూరం చేసేందుకు అభ్యుదయ రైతులు కృషి చేయాలని సూచించారు. మోతాదు మేరకే యూరియా వినియోగించేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. యూరియా ఎరువుల పంపిణీలో అక్రమ రవాణా, బ్లాక్ మార్కెటింగ్, దళారుల ప్రమేయం వంటి అవకతవకలకు అడ్డుకట్ట వేసేందుకు వీలుగా ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్ ను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. రైతులు ఈ యాప్ ను వినియోగించుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ జనరల్ మేనేజర్ అనుపమ, సీఈఓ నాగభూషణం, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ సునీల్, ఉమ్మడి జిల్లాకు చెందిన వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య, సహకార తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్య స్థాపనలో మాదిగ బిడ్డలే కీలకం

**- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ**

**సూర్య పెద్ద కొడప్గల్**

స్వరాజ్య స్థాపనలో మాదిగ బిడ్డలు కీలక పాత్ర పోషించాలని, నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రుషెగం భూమయ్య మాదిగ పిలుపునిచ్చారు సోమవారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భూమయ్య మాదిగ ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.



ఈ సందర్భంగా భూమయ్య మాదిగ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన మాదిగ సామాజిక వర్గ ప్రతినిధులను గౌరవించుకోవడం మన జాతికే గర్వకారణమని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి, సామాజిక అభివృద్ధికి కృషి చేసే ప్రజాప్రతినిధులకు ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇదే రీతిలో జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో గెలుపొందిన మాదిగ బిడ్డలను గుర్తించి, వారిని గౌరవించే కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ వెండి యాదవ్ రావు, గౌరవ అధ్యక్షులు సాయిలు, కార్యదర్శి సాయిలు, మండల అధ్యక్షులు రవీందర్, పిట్లం మండల అధ్యక్షులు మైపాల్, మద్నూర్ మండల అధ్యక్షులు శంకర్, గాలప్ప, అంబయ్య పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచ్ మొగులయ్య, నూతనంగా ఎన్నికైన సర్పంచులు రవికుమార్, భాస్కర్, ఉపసర్పంచ్, రాజు వార్డు సభ్యులు పీరయ్య, మారుతి, కాశీనాథ్, తులసవ్వ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు

**- ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ కుమార్**

**సూర్యఎల్లారెడ్డి,**



యువత మత్తు పదార్థాలకు బానిసై మీబంగారు జీవితాన్ని పాడుచేసు కోవద్దని ఎల్లారెడ్డి ఎస్సై మహేష్ కుమార్ అన్నారు. మత్తు పదార్థాల నివారణాపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణం లోని, ప్రభుత్వ మైనారటి గురుకుల పాఠశాలలో సోమవారం యువత పెడదారి ప్రేమలు మోసాలు మాదక ద్రావ్యాలు.సైబర్ నేరాలు,ఆన్లైన్ గేమ్స్,రోడ్డు ప్రమాదలపై అవగా హన కార్యక్రమం, నిర్వహించారు. కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర ఐపీస్. ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం ఎల్లారెడ్డి సబ్-ఇన్స్పెక్టర్ .మహేష్ ఆధ్వర్యంలో సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం.1930 షి టీమ్స్ టోల్ ఫ్రీ నం.8712686094 అత్యవసర సమయంలో డైల్. 100 కాల్ చేయాలని డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్,మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పట్టవద్దని మహిళలు చిన్న పిల్లలపై జరుగు లైంగిక నేరాలు బాల్య వివాహాలు మరియు,సేల్ ఫోన్స్ యూట్యూబ్ .ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని, సూచించారు.తల్లి తండ్రులు చెప్పినట్టు వినాలని వారిని గౌరవ వించాలని పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ తిరుపతి యు.శేషరావు అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీ సాయిలు పాటలు మాటల,ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించి కార్యక్రమం విజవంతం చేశారు. పాఠశాల ప్రాధనోపద్యాయులు మహమ్మద్ రఫత్ ఉపాధ్యాయ బృందం బ్లూ కోట్స్ సిబ్బంది పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోలేని నిరుపేదలకు సువర్ణవకాశం

**-ఎంపీడీవో నరేష్**

**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోలేని నిరుపేదలకు సొంతగా ఇండ్లు కట్టించుటకు గోల్డెన్ రాక్స్ కంపెనీ ముందుకొచ్చిందని లింగంపేట ఎంపీడీవో నరేష్ తెలిపారు.సోమవారం లింగంపేట్ మండల కేంద్రంలోని ఐపి భవనంలో నూతన సర్పంచులకు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరై ఇండ్లు కట్టుకోలేని నిరుపేదలకు ప్రభుత్వం అందించే 5 లక్షల లోపు ఇండ్లను 420 ఎస్ఎఫ్టి వరకు కట్టించుటకు గోల్డెన్ రాక్స్ కంపెనీ సిద్ధమై ఇంద్రమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సువర్ణవకాశం కల్పించిందన్నారు. అంతకంటే ఎక్కువ కట్టు కోవాలని అనుకుంటే ఎక్స్ట్రా అమౌంట్ లబ్ధిదారులు భరించుకోవాలని పేర్కొన్నారు.ఇట్టి అవకాశాన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునే విధంగా నూతన సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు వారికి అవగాహన కల్పించాలన్నారు. నూతన సర్పంచులు గ్రామాల్లో ప్రభుత్వం నుంచి అందే సంక్షమ పథకాలు ప్రజలకు అందేలా చూస్తూ ప్రభుత్వానికి అధికారులకు మంచి పేరు తీసుక రావాలన్నారు.నూతన సర్పంచులకు పూలమాలలు,శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గోల్డెన్ రాక్స్ కంపెనీ ప్రతినిధులు,నూతన సర్పంచులు,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పలురాజకీయ పార్టీ నాయకులతో మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం

**- మున్సిపల్ కమిషనర్ మహేష్**

**సూర్య ఎల్లారెడ్డి**




రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో పలు రాజకీయ పార్టీ నాయకులతో ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో, మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ అధ్యక్షతన సోమవారం ప్రత్యేక సమా వేశం నిర్వహించారు.ఈ సమావేశం లో మున్సిపల్ కమిషనర్ మహే ష్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం తహసిల్ దార్ ప్రేమ్ కుమార్ మున్సిప ల్ కు సంబంధించిన వివరాలను వివరించారు ఈ కార్యక్రమంలో ట్రైనీ, డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఎల్లారెడ్డి తాసిల్దార్ ప్రేమ్ కుమార్, మున్సిపల్ కమీషనర్ మహేష్ ఎంపీ ఓ, ప్రకాష్, మున్సిపల్ మేనేజర్, వాసంతి వార్డ్ ఆఫీసర్స్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరి

**సూర్య మాక్లూర్**




ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధ నలు తప్పనిసరిగా పాటించాలని మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ అన్నారు.సోమవారం దాస్ నగర్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసేందుకు రోడ్డు భద్రత మహోత్సవాలు ఎంతో దోహదపడుతున్నా యన్నారు.కార్,బైక్ నడిపే క్రమంలో సీటు బెల్ట్,హెల్మెట్ ధరించాలని, వాహనానికి ఇన్సూరెన్స్ ,డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాల న్నారు.మద్యం సేవించి,ఫోన్ లో మాట్లాడుతూ,నిద్రలేమి కారణాలతో డ్రైవింగ్ చేయడం ద్వారానే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నా యని,ప్రతిఒక్కరు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మహేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పులతడకగా ఓటర్ లిస్ట్.? .... గందరగోళంలో నాయకులు.!!

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైంది...దీనితో ఓటర్ లిస్ట్ ఏ వార్డులో ఆ వార్డులు సరి చూసు కుంటూనరు సదరు నాయకులు, ఉన్నాయా , లేవా, కొత్తవి, పాతవి అన్ని ఓటర్ లిస్ట్ లను తర్జనభర్జన లో మధ్య అధికారులు ఒకపక్క నాయకులు మరోపక్క చూసుకుంటుండగా కొన్ని విషయాలు బయటప డ్డాయి సదర్ వార్డులో ఉండాల్సినటువంటి అడ్రస్లు చేంజ్ అయినాయి హైదరాబాద్, దోమకొండ అడ్రస్ పడడంతో ఇదేంటి అని నాయకులు అధికారుల నిలదీయడం జరిగింది. సోమవారం రోజున మున్సిపల్ ఆఫీసులో మున్సిపల్ కమిషనర్ ఎదుట తాజా మాజీ కౌన్సిలర్లతో పాటు ముఖ్య నాయకులు అందరూ కలిసి నిలదీశారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వినయ్ రెడ్డి

**సూర్య మాక్లూర్**



తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

## పోచంపల్లి వాసి కి గౌరవ డాక్టరేట్ ప్రధానం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన దేశ్పాండే అనం త్ రావు న్యాయవాది, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ లీగల్ చైర్మన్ కు తమిళనాడు ప్రభుత్వం గౌరవ డాక్టరేట్ ప్రధా నం చేసింది. ఆసియా ఇంటర్నేష నల్ కల్చలర్ యూనివర్సిటీ తమిళనాడు వారు అనంత్ రావు చేపట్టిన సామాజిక సేవ, న్యాయసేవ కు గుర్తింపు కు గాను గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు హూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయకుమార్ తెలిపారు. ఈ అవార్డును ఈయన తమిళనాడులోని యూనివర్సిటీలో జరిగిన ప్రధానోత్సవం లో పాల్గొని అవార్డును స్వీకరించి నట్లు తెలిపారు. ఈ అవార్డు స్వీకరించిన దేశ్పాండే అనంత్ రావు తనకు సమాజంలో సేవ చేసే బాధ్యత మరింత పెరిగిందని సమాజ సేవలో ఇంకా ముందు ఉంటానని అన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ప్రజావాణి ప్రజావాణిలో 91 దరఖాస్తులు

**- జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జిదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి లో 91 దరఖాస్తులు వివిధ శాఖలకు సంబంధించిన ఆయా దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఇస్తూ అర్జీదారుని సమస్యను క్లుప్తంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, డి డబ్ల్యుఓ డబుల్ బెడ్ రూమ్, వ్యవసాయం, పంచాయితీ, తదితర దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మార్కవుట్ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే భూ భారతి, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆన్నారు. అనంతరం 90 వ జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ



డిఐపిసి సమావేశం సోమవారం ఐడిఓసిలో జిల్లా డిఐపిసి చైర్మన్ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన, డిఐపిసి కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ టీజీ ఐపాస్ ఆన్లైన్ ద్వారా అందిన మొత్తం 1,552 దరఖాస్తులు పరిశీలనకు రాగా, వాటిలో 1,507 దరఖాస్తులు పరిశీలించి ఆమోదించబడినవని, వివిధ కారణాల వల్ల 210 దరఖాస్తులు తిరస్కరించబడినవని అన్నారు. అదేవిధంగా టి ప్రైడ్ పథకం ఎస్సిపి కింద అజెండా అంశాలను కమిటీ చర్చించింది. ఈ పథకం కింద 5 దరఖాస్తులకు పెట్టుబడి రాయితీగా రూ. 16,71,090/- (పదహారు లక్షల డెబ్బై ఒక వేల తొంభై రూపాయలు మాత్రమే) మంజూరు చేయబడిందన్నారు. అలాగే టి.ఎస్.పి కేటగిరీ కింద 5 దరఖాస్తులకు పెట్టుబడి సబ్సిడీగా రూ. 18,05,206/- (పద్దెనిమిది లక్షల ఐదు వేల రెండువందల ఆరు రూపాయలు మాత్రమే) మంజూరు చేయబడిందని ఇంకా, రెండు కోల్ అలాట్‌మెంట్ ప్రతిపాదనలను కమిటీ ఆమోదించి, తదుపరి చర్యల నిమిత్తం ప్రధాన కార్యాలయానికి పంపించడం జరిగిందన్నారు. ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఇండస్ట్రీ ఆఫీసర్ లాలూ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, డిఐపిసి కమిటీ సభ్యులు , తదితరుకు పాల్గొన్నారు.

# షబ్బీర్ కా బేటా నై బషీర్ కా బేటా నై సిర్ఫ్ ఇందూరు కా బేటా బైటేగా!

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ లిస్ట్ మోసాలపై బీజేపీ ప్రశ్నించగానే అధికార దుర్వినియోగం, మత రాజకీయాల అసలుస్వ రూపం బయటపడింది. బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి "ఇందూరు కార్పొరేషను అని అనగానే, ఎం×ఎం నాయకులు కావాలనే రెచ్చిపోయి "నిజామాబాద్ ఇందూరు కాదు" అంటూ గొడవకు దిగారు. దీనికి వెనకడుగు వేయని దినేష్ పటేల్ కులాచారి గట్టిగా స్పందిస్తూ "ఇది చరిత్ర ఉన్న నగరరౌ ఇది ఇందూరు! మీకు పేరు వినగానే భయం పట్టుకుంటే అందుకు కారణం మీ రాజకీయాలే" అని మండిపడ్డారు. "నా ప్రాణం పోయే వరకు ఇందూరు అనే పిలుస్తాను. ఇందూరు అని పిలవడం నేరమైతే, ఆ నేరాన్ని రోజూ చేస్తా!" అని తేల్చి చెప్పారు. ఓటర్ లిస్ట్ పేరుతో ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదు అని హెచ్చరిస్తూ, ఫేక్ ఓట్లు, అక్రమ రాజకీయాలు, బెదిరింపుల పాలనకు ఇక ముగింపు దగ్గర్లోనే ఉంది అని స్పష్టం చేశారు. అదే సమయంలో ఆయన గర్జిస్తూ "ఇక్కడ షబ్బీర్ బేటా కాదౌ బషీర్ బేటా కాదౌఈ నేలలో పుట్టిన ఇందూరు బిడ్డనే మేయర్ పీఠం మీద



కూర్చోబెడతాం. ఇది సవాల్ కాదౌ బీజేపీ సంకల్పం!" అని స్పష్టం చేశారు. ఇందూరు కార్పొరేషన్‌లో కాషాయ జెండా ఎగరడం ఖాయం, హిందూ సమాజ ఆత్మగౌరవాన్ని తాకే ప్రయత్నాలను బీజేపీ సహించదని, ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇందూరు ప్రజల గుండెల్లో బీజేపీ ఉందౌ ఇక మేయర్ పీఠం మీద కూడా బీజేపీనే హిందూ బిడ్డ నే ఉంటాడు అని తెలియచేశారు

## భవిత సెంటర్లో 8 గురు చిన్నారులకు ఫిజియోథెరపీ ఉచితంగా నిర్వహించిన డాక్టర్ అరుణ్..!

**- ఐ ఈ అర్ పి ధ్యాగల వెంకటేశం...!**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి భవిత సెంటర్ లో సోమవారం ఫిజియోథెరపీ సెంటర్లో 7 గురు విద్యార్థు లకు ఫిజియో థెరపీ నిర్వహించినట్లు ఐ ఈ ఆర్ పి త్యాగల వెంకటేష్ తెలిపారు సోమవారం సూర్య మేజర్ న్యూస్ తో ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపీ, క్యాంపు కు 8గురు పిల్లలకు ఫిజియోథెరపీ సేవలను అందించామని తెలిపారు, భవిత సెంటర్లో డాక్టర్ అరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఫిజియోథెరపిస్ట్ ద్వారా దివ్యాంగ పిల్లలలో ఎదుగుదల వుంటుందని అన్నారు, అనంతరం తల్లిదండ్రులతో మాట్లాడుతూ భవిత సెంటర్ లో ఒక్క సంవత్సరం నుండి 18 సంవత్సరాల వరకు పిల్లలకు పెద్దలకు ప్రతి సోమవారం , గురువారం ఉచిత ఫిజియో థెరపీ క్యాంపును భవిత సెంటర్లో నిర్వహిస్తారని తెలిపారు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించినారు. 8 మంది శారీరక దివ్యాంగులకు సోమవారం ఫిజియోథెరపీ చేయడం జరిగిందనీ తెలిపారు. ఎల్లారెడ్డిలో మండల పరిషత్ కార్యాలయం ప్రక్కన ఏర్పాటు చేసిన భవిత సెంటర్లో ప్రతి సోమవారం చిన్నపిల్లల నుండి 18 సంవత్సరాల యువతి యువకులకు ఫిజియోథెరపీ నిర్వహిస్తారని ఎవరైనా చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో ఉన్న అంగవైకల్యం కలిగిన వారిని ఈ భవిత సెంటర్ తీసుకువచ్చి ఉచితంగా ఫిజియోథెరపీ చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారుఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ . ఐ ఈ అర్ పి , దృగల వెంకటేశం సి జి వి శ్రీమతి పద్మ దివ్యంగా పిల్లలు పాల్గొన్నారు

## అర్హులైన పెన్షన్ దారులకు పెన్షన్ ఇవ్వని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**- పెన్షన్ పెంచుతామని 65 లక్షల మందిని మోసం చేసిన ఘనత రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



పెన్షన్ దారులకు తమకు వచ్చే పెన్షన్ను అదనంగా పెంచుతా మని మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క అర్హులైన పెన్షన్ దారులకు పెన్షన్ అందించలేని నిస్సాహ య ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వమ ని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా సోమవారం అసెంబ్లీలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు చేయకపోగా ఆసరా పెన్షన్ దారులకు కూడా పెన్షన్ ఇవ్వక సుమారు 25 లక్షల మంది ఆసరా పెన్షన్ దారులు తమ కండ్లలో వత్తులు వేసుకొని ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది పెన్షన్ దారులు ఉండగా వారికి అసలు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పెంచుతుందా లేదా అనే అనుమానం ప్రభుత్వంపై ప్రజలకు కలుగుతుం దని వారు అన్నారు. బీడీ కార్మికులు, వృద్ధాప్య పింఛన్దారులు, వికలాంగ పింఛన్దారులు కాంగ్రెస్ అధికార పార్టీ పెన్షన్లను ఎప్పుడు పెంచుతుందోనని ఒక నిజామాబాద్ జిల్లా ప్రజలే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా పింఛన్దారులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని వీలైనంత త్వరగా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ దారులకు తమ పెన్షన్ను పెంచి ఆదుకోవాలని అసెంబ్లీ సభాముఖంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త సభా దృష్టికి తీసుకువచ్చారు.

## భారీ వర్షాలు,కు నియోజకవర్గంలోని పల్లెలు, పట్టణాలు,అతలాకుతలం ప్రధాన రహదారులు పూర్తిగా తెగిపోయాయి

**సూర్య ఎల్లారెడ్డి**



వందఅబశ్రీశ్రీసంవత్సరాలలో పడని అకాల వర్షం కారణంగా వరదలతో అతలాకుతలమైన ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాలతో, వరదలతో అతలాకుతలమైన ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ. అధ్యక్ష అంటూ సంబోధిస్తూ. నియోజకవర్గంలో రవాణా వ్యవస్థ ఛిన్నాభిన్నమైందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వచ్చిన వరదల వల్ల నియోజకవర్గంలోని పల్లెలు, పట్టణాలను కలిపే ప్రధాన రహదారులు పూర్తిగా కొట్టుకుపోయాయని ఆయన సభ దృష్టికి తెచ్చారు. గతంలోనే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని పరిశీలించిన విషయాన్ని గుర్తు చేస్తూ.. ఆయా శాఖల నుంచి తక్షణమే నిధులు విడుదల చేసి, కొత్త రోడ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని మంత్రులు సీతక్క,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలను కోరారు. మా నియోజకవర్గంలో పేదలే ఎక్కువ.. ప్రభుత్వ బస్సే వారికి ఏకైక ఆధారం అని పేర్కొంటూ, రవాణా ఇబ్బందులను తొలగించేందుకు నూతనంగా 10 టీజీఆర్టీసీ బస్సులను మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఆర్టీసీ ఉన్నతాధికారులకు వినతిప త్రం అందజేశామని, సానుకూల నిర్ణయం తీసుకోవాలని అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

## శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**సూర్య బీబీపేట**

అయ్యప్ప స్వాముల శబరి యాత్ర బీబీపేట హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయంలో 41 రోజుల మాల దీక్ష వేసుకొని 39 మంది స్వాములు శబరిమలకు బయలుదేరారు. వారికీ చంద్రశేఖర్ గురుస్వామి మరియు మనోజ్ పాండే స్వాములు అందరికీ ఇరుముడిని కట్టించారు. ఇరుముడి కార్యక్రమానికి వచ్చిన స్వాములందరికీ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు స్వామి, కార్యదర్శి నాగేశ్వర్ స్వామి, కోశాధికారి పరశురామగౌడ్ స్వామి మరియు అయ్యప్ప సేవా సంఘం భక్తులు, మాల స్వాములు కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 87 మంది కి శిక్ష

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ యందు దొరికిన 87 మందిని కోర్టు యందు హాజరుపరచగా పదమూడు మందికి ఒక్క రోజు జైలు శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా, మిగిలిన 74 మందికి వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించిన రెండవ తరగతి మెజిస్ట్రేట్ టీ. చంద్రశేఖర్ .డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో దొరికిన వారికి పోలీస్ స్టేషన్ యందు స్థానిక ఎస్.హెచ్. ఓ. నరహరి కౌన్సిలింగ్ నిర్వహించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయినా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల ను పంపిణీ చేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు మద్ది సూర్యకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చేపూరి రాణి రాజు, ఉప సర్పంచ్ వినోద్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి,వార్డ్ సభ్యులు, లబ్ధిదారులు శివ గారి రామ్ రెడ్డి, పుట్టకొక్కుల లింగం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్ల కు క్లీనర్ల కు ఉచిత కంటి ఆరోగ్య పరీక్షలు

**- రవాణాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవా ల సందర్భంగా జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో, జిల్లా మెడికల్ అధికారుల సహకారంతో డ్రైవర్లు మరియు క్లీనర్లకు ఉచిత కంటి పరీక్షలు సహా ఇతర ఆరోగ్య వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు.